చిరుధాన్యాల వంటకాల రుచి చూస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

చిరుధాన్యాలతో ఆహారం

- మహబూ బ్‌నగర్ కలెక్టర్ విజ యేందిర బోయి

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 13 : చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆరోగ్యంలో భాగంగా చిరు ధాన్యాల వంటకాలపై శిక్షణా, మానవ అక్రమ రవాణా నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు కలెక్టర్ ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు. అనంతరం ఆపదమిత్ర వలంటీర్ల శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజర య్యారు. గ్రామ స్థాయిలో సహజ, మానవ కల్పిత విప త్తులను గ్రామస్తులు ఏ విధంగా నివారించాలో అన్ని శాఖల్లో ఉన్న ప్రాధాన్యతను అందరికీ తెలి పేందుకు ఆపద మిత్ర వలంటీర్లు కృషిచేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో నర్సింహులు, డీఎఫ్‌వో సత్యనారాయణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశాలు నిర్వహించాలి..

ఓటరు జాబితా, ఎన్నికల నిర్వహణ, తదితర వాటితో ముడిపడిన అంశాలపై చర్చించేందుకు వీలుగా గుర్తింపు పొందిన రాజ కీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ సూచించారు. గురువారం కలెక్టర్ విజ యేందిర బోయి, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా ఎన్నికల అధికారులుగా వ్యవహరించే కలెక్టర్లు, ఈఆర్వోలు తమ స్థాయిలో పొలి టికల్ పార్టీ మీటింగ్‌లు ఏర్పాటు చేసి అప్‌డేట్స్ అందించాలన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలు, చేసిన తీర్మానాలను రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. సమావేశాల వివరాలను సీఈవో కార్యాలయానికి, గుర్తింపు పొందిన పార్టీల ప్రధాన కార్యాలయాలకు కూడా పంపించాలన్నారు.

వీసీలో జిల్లా అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావు, భూసేకరణ ప్రత్యేక కలెక్టర్ మధుసూదన్, ఆర్డీవో నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌పై అవగాహన..

ఎల్ఆర్ఎస్‌పై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ విజయేందిరబోయి సూచించారు. గురువారం ఆమె మహబూ బ్‌నగర్ నగర పాలక సంస్థ కార్యాలయాన్ని సందర్శించి ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై సమీక్షించారు. నగర పాలక సంస్థలో 92 మంది ఆర్‌పీలు వాట్సాప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసి ప్రభుత్వ నియమ నిబం ధన ప్రకారం ఎల్ఆర్ఎస్ రుసుం చెల్లించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సమా వేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్ర తాప్ నగర పాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా నిర్వహించాలి

- నారాయణపేట ఎస్పీ యోగేశ్‌గౌతమ్

మాట్లాడుతున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

నారాయణపేట, మార్చి 13 : హోలీ పండుగను సంప్ర దాయ పద్ధతిలో, సహజ సిద్ధమైన రంగులతో నిర్వ హించుకోవాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ సూచించారు. గురువారం సీఐలతో తన కార్యాలయంలో సమావేశం నిర్వ హించి హోలీ పండుగ సందర్భంగా బందోబస్తు, తీసు కోహిల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ప్రజలంతా శాంతియుతంగా మత సామరస్యంగా పండుగలు జరుపుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఇష్టం లేని వ్యక్తులు, వాహనాలపై రంగులు, నీళ్లు చల్లరాదన్నారు. పండుగ అనంతరం చెరు వులు, లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. అలాగే జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసు కోహాల న్నారు. హాట్ స్పాట్‌లుగా గుర్తించి సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, బొల్లెడ్స్, బారి కేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐలు శివ శంకర్, రాంలాల్, రాజేందర్ రెడ్డి, సైదులు, ఎస్‌బీ ఎస్సై నరేశ్ తదిత రులు పాల్గొన్నారు.

ఇమామ్‌లతో సమావేశం..

నారాయణపేట, మార్చి 13 : హోలీ, రంజాన్ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరు పుకోవాలని ఎస్సై వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం పట్టణంలోని పోలీస్‌స్టే షన్‌లో మసీదుల ఇమా మ్‌లతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పండుగల సమయంలో అందరూ సంయమనం పాటించాలన్నారు.

బూర్గుల రామకృష్ణారావు జయంతి

జడ్చర్ల టౌన్, మార్చి13 : డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు జయం తి పురస్కరిం చుకొని జడ్చర్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ఆవరణలో అధ్యాపకులు, విద్యార్థులు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సుకన్య బూర్గుల చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నర్మద, శ్రీనివాసులు, రాఘవేందర్‌రెడ్డి, సదాశివయ్య, నంద కిశోర్, మాధురి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బూర్గుల రామకృష్ణారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Smt. V. Shirisha D/o V. Chandrasekhar, aged 35 years, Occ: House hold, R/o H.No.1-8-98/3, TD Gutta, Mahabubnagar,. **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిని ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All that the part & parcel of residential House plot No.28,extent 150 Sq.yards, in Sy.No.904, ward no.3, block no. 13, situated at Veerannapet,Mahabubnagar.

bounded by:

East: Plot No.29,**West:** Plot No.27, **North:**20ft road,**South:** Plot No.25.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

భూసేకరణ వేగవంతం చేయాలి

- నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్
- పేట– కొడంగల్ ఎత్తి పోతల భూసర్వేపై అధికారులతో సమీక్ష

నారాయణపేట టౌన్, మార్చి 13 : నారాయణపేట–కొడంగల్ ఎత్తి పోతల పథకం భూసేకరణను వేగవంతం చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో పేట కొడంగల్ ఎత్తి పోతల పథకం భూసేకరణ, కోస్గి రోడ్ల విస్తరణపై రెవెన్యూ, నీటి పారుదల శాఖ, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వ హించి మాట్లాడారు. జిల్లాలోని మక్తల్ నారాయణపేట నియోజకవర్గాలలో భూసేకరణ ప్రక్రియను అధికారులు సమన్వయంతో చేపట్టాలన్నారు. అదనపు కలెక్టర్ బెన్ షలమ్ మాట్లాడుతూ మక్తల్, నారాయణపేట నియోజకవర్గాల పరిధిలో మొత్తం 21గ్రామాల్లో 556 ఎకరాల భూసేకరణ చేపట్టాల్సి ఉందని, ఇప్పటి వరకు 16 గ్రామాల్లో భూ సేకరణ ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేయడం జరి గిందన్నారు. 379.07 ఎకరాల భూసేకరణ చేప ట్టాల్సి ఉందన్నారు. మిగతా 5 గ్రామాల్లో ప్రాసెస్‌లో ఉందన్నారు. కోస్గి పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా 228 వ్యాపార, నివాస గృహాలు విస్తరణలో కోల్పోతున్నాయని, వాటిలో 139 సొంత స్థలాలు, 89ఖాళీ జాగాలు ఉన్నాయని కోస్గి మున్సిపల్ కమిషనర్ నాగరాజు తెలిపారు. వీరిలో కొందరు కోర్టును ఆశ్రయించారన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా అర్హతను బట్టి నష్ట పరిహారం చెల్లించాలన్నారు. అవసరమైతే న్యాయ నిపుణుల సల హాలు తీసు కోహాలన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ గరిమనరుల, ఆర్డీవో రాంచందర్, ఆర్ అండ్‌బీ డీఈ రాములు, పీఆర్ ఈఈ హీర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఎండల తీవ్రత, వడదెబ్బ తదితర అంశాలపై మాట్లాడారు. ప్రయాణం చేసేటప్పుడు నీటిని తీసు కెళ్లాలన్నారు. చిన్నారులు, మహిళలు, గర్భిణులు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సన్నని, కాటన్ వస్త్రాలను ధరించాలని, తలపై నేరుగా ఎండ తగలకుండా టోపీ, గొడుగు, టవల్ వాడాలన్నారు. నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలను ఇంట్లో తయారు చేసుకొని తాగాలన్నారు. కూలీలు పని ప్రదేశాలలో నీటిని ఏర్పాటు చేసుకోవాలని, మధ్యాహ్నం 12గంటల తర్వాత ఎండలో బయటకు రాకూడదన్నారు. అనంతరం వాల్‌పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమనరుల, డీఎం హెచ్‌వో సౌభాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్, కిడ్నీ డే

మహబూ బ్‌నగర్, మార్చి 13 : నిరంతరం రోగుల రక్త పరీక్షలలో ల్యాబ్ టెక్ని షియన్ చాలా ఉన్నత ఉద్యోగం అని మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్‌కుమార్ సింగ్ అన్నారు. గురువారం ప్రభుత్వ జనరల్ దవాఖానలో ల్యాబ్ టెక్నీ షియన్, కిడ్నీ డే సందర్భంగా కేక్‌కట్ చేశారు. ల్యాబ్ టెక్నీ షియన్స్ ఇచ్చిన రిపోర్టు ఆధారంగానే వైద్యులు రోగికి చికిత్స అందిస్తారన్నారు. కార్యక్రమంలో జనరల్ మెడిసిన్ విభాగా ధిపతి అమరావతి, నోడల్ ఆఫీసర్ బాలశ్రీనివాస్, డిప్యూటీ సూపరింటెండెంట్ సునీల్‌కుమార్, ఆర్ఎంవో జరీనా, శిరీష, దుర్గ, శ్వేత, సుష్మ, సీహెచ్‌వో రాములునాయక్, హెల్త్ ఇన్ స్పెక్టర్ వెంక ట్యేర్లు, కుర్మయ్య పాల్గొన్నారు.

సీఐ, ఎస్సైపై చర్యలు తీసుకోవాలి

- హెచ్‌ఆర్ సీఐ ఆశ్రయించిన బాధితుడు

మద్దూర్ (కొత్తపల్లి), మార్చి 13 : కోస్గి సీఐ సైదులు, మద్దూరు ఎస్సై విజ య్‌కుమార్, మాజీ సర్పంచ్ రమేశ్‌రెడ్డిపై చర్యలు తీసు కోహాలని కొత్తపల్లి మండలం అల్లీ పుల్ గ్రామానికి చెందిన కావలి ఎల్లప్ప గురువారం రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ (హె చ్‌ఆర్‌సీ)ను ఆశ్రయించాడు. ఫిబ్రవరిలో స్కావెంజర్ భీమమ్మకు మూడు నెలల వేతనం ఇవ్వాలని ఆమె కుమారుడు ఎల్లప్ప పాఠశాల చైర్మన్‌ను అడుగగా ఇవ్వకపోగా, మాజీ సర్పంచ్ రమేశ్‌రెడ్డి సీఐ, ఎస్సైలతో దాడి చేయించారని ఆరోపించారు. ఈ మేరకు నారాయణపేట ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేక పోవడంతో న్యాయం కోసం హెచ్‌ఆర్‌సీని ఆశ్రయించినట్లు ఎల్లప్ప తెలిపారు.

ప్రశాంతంగా జరుపుకోవాలి

మక్తల్, మార్చి 13 : పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సీఐ రాంలాల్ అన్నారు. గురువారం అన్నిమతాల పెద్దలతో సీఐ సమావేశమై మాట్లాడారు. పండగలను మతసామరస్యంగా నిర్వహించాలన్నారు. సమా ఖ్‌లో ఎస్సై భాగ్యల క్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై పోరాటం

నారాయణపేట టౌన్, మార్చి 13 : రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై బీకేఎస్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం చేయడం జరుగుతుందని జోనల్ కార్యదర్శి వెంకోబా అన్నారు. బీకేఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని సింగార్‌బేస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో రైతు భరోసా డబ్బులు చాలా మంది రైతులకు రాలేదని, ఈ విషయంపై వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసు కెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపా ధ్య క్షుడు బాలప్ప, రైతులు భీమయ్య, బాల్‌రెడ్డి, శ్రీను, నారాయణ, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కానుకుర్తిలో వైద్యశిబిరం

దామర గ్ధి, మార్చి 13 : మండలంలోని కానుకుర్తిలో సంపూర్ణ సురక్ష ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వ హించారు. 200 మందికి పరీక్షలు నిర్వ హించారు. కార్యక్రమంలో డాక్టర్ హరి చందన, సుధాకర్, ఏఎన్ఎం శోభా మొకట్‌రెడ్డి, నర్మద పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత ఎంతో అవసరం

మక్తల్, మార్చి 13 : మహి ళలకు ఆర్థిక అక్షరాస్యత ఎంతో అవసరమని ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ అనిత అన్నారు. గురువారం మాగనూరు మండలం కొత్తపల్లిలో మహిళలకు పొదుపుపై అవగాహన కల్పించారు. పొదుపును అలవాటు చేసు కోవడం తోపాటు, ప్రతి ఒక్క మహిళ కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ కల్పించుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన వారికి విధిగా పొదుపు చేయడం తోపాటు ఇన్సూరెన్స్ ఖచ్చితంగా ఉండాలన్నారు.

మహిళ అదృశ్యం

మక్తల్, మార్చి 13 : పట్టణంలోని మారుతీనగర్‌కు చెందిన శివలింగమ్మ(40) ఈ నెల 6వ తేదీన ఇంటి నుంచి వెళ్లి పోయిందని, కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చివరికి చింత

- అడుగం టుతున్న భూగర్భజలాలు
- పెద్దగోప్లాపూర్‌లో వరిపంటలను పరిశీలించిన అధికారులు

పెద్ద గోప్లాపూర్‌లో ఎండిన పంటలను పరిశీలిస్తున్న అధికారులు

దేవరకద్ర, మార్చి 13 : మండలంలోని వివిధ గ్రామాల్లో భూగర్భజలాలు పూర్తిగా అడుగంటడంతో వరి పంటలు పూర్తిగా ఎండిపో తున్నాయి. కోటి ఆశలతో సాగు చేసిన పంటలు చేతికి వచ్చే సమయంలో నీళ్లు లేక ఎండిపో తుండటంతో ఏం చేయాలో పాలు పోని పరిస్థితి నెలకొన్నది. అప్పులు చేసి పెట్టుబడి పెడితే చివరికి నష్టాలు చవిచూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవరకద్ర మండలంలోని కోయిల్‌సాగర్ ప్రాజెక్టు ఉన్నా కూడా సాగు నీరు చివరి ఆయకట్టు రైతులకు చేరకపోవడంతో పంటలు ఎండుముఖం పట్టాయి. బోర్లు పూర్తిగా ఇంకిపోవడంతో సాగునీరు లేక వరి పంటలు ఎండిపో తున్నాయి. గురువారం మండలంలోని పెద్ద గోప్లాపూర్‌లో రెవెన్యూ, వ్యవసాయ, ఇరి గేషన్ అధికారులు పర్యటించి ఎండిపోయిన పంటలను పరి శీలించారు. నివేదికలను కలెక్టర్‌కు ఇవ్వను న్నట్లు తాసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ హరిందర్‌రెడ్డి, ఏవో రాజేందర్ అగర్వాల్, ఆర్ఐ శరత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడ లతో మాన సికోల్లాసం

క్రీడాకాలను పరిచయం చేసుకుంటున్న దీప

మక్తల్, మార్చి 13 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని టెన్నికాయిట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దీప అన్నారు. గురువారం సాయిజ్యోతి ఉన్నత పాఠశాలలో టెన్నికాయిట్ మహిళ, పురు షుల సీనియర్ ఎంపికలను నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి 100మంది హాజరయ్యారు. వీరిలో ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపిం చడం జరుగుతుందన్నారు. మహిళల విభాగంలో అఖిల, గాయత్రి, స్వప్న, శ్రీలత, పల్లవి, స్వప్న, బాలుర విభాగంలో ఆకాశ్, అరవింద్, అశోక్, అఖిల్ ఎంపికవడం జరి గిందన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులకు రిటైర్డ్ ఉద్యోగి గోపాలం మెడల్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో షూటిం గ్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సత్య ఆంజనేయులు, ఉపా ధ్యక్షుడు అంజయ్య, కార్యదర్శి రమేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ తర్వాతే నియామకాలు చేపట్టాలి

మాట్లాడుతున్న ఇంగ్లిష్ విభాగం హెచ్‌వోడీ మాళవి

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 13 : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాకే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎంఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. పాలమూరు యూనివర్సిటీ ఎదుట ఎంఎ స్ఫ్ ఆధ్వర్యంలో చేప ట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 3వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా బోధన, బోధనేతర సంఘాలు, అధ్యాపకులు, సిబ్బంది రిలే నిరా హార దీక్షలకు మద్దతు తెలిపారు. సీఎం రేవం త్‌రెడ్డి ఇచ్చిన మాట నిల బెట్టు కోహాలని డిమాండ్ చేశారు. ఇంగ్లిష్ విభాగం హెచ్‌వోడీ మాళవి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కమలాకర్, వర్సిటీ అధ్యక్షుడు గణేశ్, నాయకులు తిరుమలేశ్, నారాయణ, కన్వీనర్ తిరుమలేశ్, నాయకులు విజయ, శేఖర్, శ్రీను, బుగప్ప, రాకేశ్, రంగప్ప, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రిలేదీక్షలో అస్వస్థతకు గురైన కార్తీక్

మాదిగ స్టూడెంట్ ఫెడ డేష్ రాష్ట్ర అధ్య క్షుడు సందెకార్తీక్ మాదిగ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఎస్సీ వర్గీకరణకు చట్ట బ్ధత కల్పించాలంటూ పాలమూరు యూనివర్సిటీ ఎదుట మూడు రోజులుగా చేప ట్టిన రిలే నిరవ ధి నిరా హార దీక్షలో పాల్గొం టున్న ఆయన గురువారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే పీయూ హెల్త్ సెంటర్‌కు తరలించారు. సెలైన్ ఎక్కించి మందులు అందిం చడంతో కొద్దిగా కోలుకున్నట్లు విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ నిర్లక్ష్యం

జడ్చర్ల టౌన్, మార్చి 13 : ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం వహిస్తోందని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. ఎస్సీవర్గీకరణతోపాటు మంత్రి వర్గంలో మాదిగలకు మంత్రి పదవులు కేటా యించాని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం జడ్చర్లలో రెండో రోజు రిలే నిరా హార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ప్రత్యేక ఆర్డినేన్స్ తీసు కొస్తానని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నిలు పుకో లేకపోయారు.

ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి

మూసా పేట(అడ్డాకుల), మార్చి 13 : విద్యార్థులు ఆత్మ స్థైర్యంతో పరీక్షలు రాయాలని న్యాయవ్యాది బెక్కం జనార్ధన్ సూచించారు. గురువారం అడ్డాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగా హన సదస్సు నిర్వ హించారు. 9.0 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.5వేల నగదు బహుమ తి ప్రకటించారు. కార్యక్రమంలో ఎంఈవో కురుమూర్తి, హెచ్ఎం జ్యోతి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్, జిల్లా అధ్య క్షుడు భరత్ పాల్గొన్నారు.

బాధితుడిని పరామర్శిస్తున్న ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

బీఆర్ఎస్ కార్యకర్తకు ఆల పరామర్శ

భూత్పూర్, మార్చి 13 : పట్టణానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకుడు గడ్డం నర్సింహులును గురువారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటికి రాగా, ఆల వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, మురళీధర్ గౌడ్, రాములు, ప్రేమ్‌కుమార్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

రోడ్లను ఆక్రమిస్తే చర్యలు తప్పవు

3వ వార్డులో పర్యటిస్తున్న కమిషనర్, చైర్‌పర్సన్

జడ్చర్ల టౌన్, మార్చి 13 : పట్టణ ప్రధాన రహదారిపై సిగ్నల్‌గడ్డ వద్ద కొందరు దుకాణాదారులు రోడ్లపై సామన్లు, వాహనాలను నిలు పుకుండటంపై విమర్శలు రావటంతో గురువారం జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి పరి శీలించారు. అంబేద్కర్ కూడలి వద్ద దుకా ణాదారులు రోడ్లను ఆక్ర మిం చుంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లకు ఇరు వైపులా ఉన్న దుకాణదారులు ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా తమ పరిధిలోనే సామన్లు, వాహనాలను నిలిపేందుకు ఏర్పాటు చేసుకోవాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా 2వ వార్డులోని డబుల్ బెడ్రూం ఇండ్లను పరి శీలించారు. డ్రైనేజీ సమస్యను గుర్తించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 3వ వార్డులోని సర్వస తీగర్‌కాలనీలో 10శాతం ప్రభుత్వ స్థలాన్ని పరి శీలించి ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. సర్కారు భూములను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చైర్‌పర్సన్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రఘురాం గౌడ్, మహేశ్, సతీష్, టౌన్‌ప్లానింగ్ అధికారి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్‌తో బాధ్యత రెట్టింపు

రాజేశ్ దంపతులను సన్మానిస్తున్న రవికుమార్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, మార్చి 13: డాక్టరేట్‌తో బాధ్యత మరింత రెట్టింపు అవుతుందని జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ కేఎస్ రవికుమార్ అన్నారు. గురువారం ధర్మాపూర్ సమీపంలోని జేపీఎన్‌సీఈలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కళాశాల ఈసీఈ అసోసియేట్ ప్రొఫెసర్ ఎన్.రాజేశ్ ఇమేజ్ ప్రాసెసింగ్‌లో మెడికల్ ఇమేజెస్‌పై చేసిన పరి శోధనల ఫలితంగా ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసిందని తెలిపారు. రాజేశ్‌తో ఆయన కుటుంబ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌పై అఖిలపక్ష సమావేశం

మరికల్, మార్చి 13 : 2020లో ఎల్ఆర్ఎస్ కోసం రూ.వెయ్యి చెల్లించి దరఖాస్తు చేసుకున్న వారు ఈనెల 31వ తేదీ వరకు ఫీజును చెల్లిస్తే 25 శాతం తగ్గింపు ఉంటుందని ఎంపీడీవో కొండన్న సూచించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అఖిలపక్ష నాయకులతో సమా ఖ్‌మ య్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవడానికి గతంలో ఎల్ఆర్ఎస్ కోసం దర ఖాస్తు చేసుకున్న వారు వెంటనే ఫీజు చెల్లించి రెగ్యులరైజ్ చేసు కోహాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో పావని తదితరులు పాల్గొన్నారు.

మహిళా సొసైటీల ఏర్పాటుకు కృషి

నారాయణపేట, మార్చి 13 : జిల్లాలో మత్స్య సహకార సంఘం మహిళా సొసైటీల ఏర్పాటుకు కృషి చేయాలని మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కాంత్‌కుమార్ అన్నారు. గురువారం మత్స్యశాఖ కార్యాలయంలో మత్స్య సహకార సంఘ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రాథమిక సహకార సంఘాల్లో ఉన్న సభ్యులకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ ఫాం అనే మెంబర్‌షిప్‌ను ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో ఉపా ధ్యక్షులు నరసిం హులు, మత్స్యశాఖ అధికారి రెహమాన్, డైరెక్టర్లు విజయ్‌కుమార్, హన్మంతు, ఆంజ నేయులు, వెంకటేశ్, శ్రీనివాస్, సరోజ, ఆనంద్, ఉషనప్ప పాల్గొన్నారు.

ఉత్సాహంగా హోలీ

నారాయణపేటలో వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థులు

నారాయణపేట టౌన్, మార్చి 13 : పట్టణంలోని శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఒకరిపై ఒకరు రంగులను చల్లుకుంటూ ఉత్సా హంగా గడిపారు.

ముడుమాలలో..

కృష్ణ, మార్చి